www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శుక్రవారం 21.02.2025

## విలేఖరులు కావలెను



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రెజకీయాలు, సామాజిక అంశలపై అవగాహన ఉండి.. రెయగల వెరికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# బంగారం.. బంగారమాయె!

- దేశాల ఆర్థిక స్థిరత్వానికి పసిడి నిల్వలే కీలకం
- భారత్ లో ఎంతుందో ఎవ్వరికెరుక!
- అత్యధిక బంగారం నిల్వల్లో ముందంజలో అమెరికా
- ఎనిమిదో స్థానంలో భారత్



కలంజ్యోతి ప్రతినిధి : భారత్ లో పసిడి లక్ష మార్కుకు చేరువలో ఉంది. పెళ్లిళ్ల సీజన్ మొదలవడంతో బంగారానికి భారీ డిమాండ్ ఏర్పడింది. భారత్ లో బంగారం డిమాండ్ ను వీక్షిస్తున్న ప్రపంచంలోని 20 దేశాలు కూడా ఆశ్చర్యపోతున్నాయి. భారతీయులకు బంగారంపై ఉన్న మక్కువపై ఔరా అని నోళ్లు తెరుచుకొంటున్నాయి. ఏ దేశానికైనా ఆర్థిక స్థిరత్వానికి బంగారం నిల్వలు కూడా అతి ముఖ్యమైనవిగా పరిగణిస్తారు. 1800, 1900లలో అనేక దేశాలు బంగారాన్ని తమ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించాయి. దీంతో క్రమేణా బంగారం ఆర్థిక వ్యవస్థలో విడదీయరాని అంతర్భాగంగా నిలిచింది. కరెన్సీని బంగారంగా మార్చుకునే వెసులుబాటు కల్పించారు. దీంతో దేశ ఆర్థిక స్థిరత్వానికి అవకాశం ఏర్పడింది. ఏ దేశాల ఆర్థిక వ్యవస్థలైనా సంక్షోభాలు తలెత్తినప్పుడు బంగారు నిల్వలు ఆ దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు కీలకంగా నిలుస్తుంటాయి. అందుకే బంగారాన్ని వెలికితీయడం ఎంతో కష్టమైనా ఆ శ్రమకోర్చి కోట్లాది రూపాయలు వెచ్చించి గనుల నుంచి వెలికి తీసి మరీ తమ దేశ ఆర్థిక స్థితిని చక్కదిద్దుకుంటాయి. పేరుకే భారత్ బంగారం నిల్వల్లో 8వ స్థానంలో ఉన్నా, ఏ ఇంట్లో

మిగతా 2లో

---

## రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం

- ఢిల్లీకి తొమ్మిదో సీఎంగా బాధ్యతలు
- రాంలీలా మైదానంలో అట్టహాసంగా వేడుకలు

2లో






## బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్

2లో



# బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్

**కలంజ్యోతి, నిర్మల్ :** ఈ నెలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్చార్జి సునీల్ బన్సల్ దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రాంత ఇన్చార్జి సునీల్ బన్సల్, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉమ్మడి జిల్లాల ప్రభారీలకు, కన్వీనర్ లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన సునీల్ బన్సల్, చంద్రశేఖర్, అలాగే కార్యక్రమానికి హాజరైన నాయకులు రామచంద్ర రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు రామారావ్ పటేల్, పాల్వాయి హరీష్, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాంచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు, బీజేపీ నాయకులు ఇన్చార్జీలు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం

**న్యూ ఢిల్లీ :** ఢిల్లీ తొమ్మిదో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా గురువారం రాంలీలా మైదానంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎల్జీ ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. మరో ఆరుగురు మంత్రులుగా కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, అమిత్ షాతో పాటు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు కూడా పాల్గొన్నారు. వీరితోబాటు భారీ ఎత్తున బీజేపీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు. మంత్రులుగా ప్రవేశ్ వర్మ, ఆశిష్ సూద్, మంజీందర్ సింగ్ సిర్సా, రవీంద్ర ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు రేఖాగుప్తా గురువారం ఉదయం మీడియాతో మాట్లాడారు. తనపై బీజేపీ అధిష్ఠానం చాలా పెద్ద బాధ్యతను ఉంచిందన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచినందుకు ప్రధాని మోదీకి, పార్టీ హైకమాండ్‌కు రేఖాగుప్తా కృతజ్ఞతలు తెలిపారు. తాను ఢిల్లీ ముఖ్యమంత్రి అవుతానని ఎప్పుడూ అనుకోలేదన్నారు. తాను కేజ్రీవాల్ శీష్ మహల్ లో నివసించబోనన్నారు. ఉదయం ఇంటి నుంచి బయలుదేరిన రేఖాగుప్తా ముందుగా ఆంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రమాణ స్వీకారానికి కార్యక్రమానికి విచ్చేశారు. ఇక్కడ ఆమెకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


# బంగారం.. బంగారమాయే!

▸▸ మొదటిపేజీ తరువాయి

ఎంత బంగారముందనేది ఎవ్వరికీ తెలియదు. ఈ లెక్కన చూసుకుంటే భారత్ లో ఉన్నంత బంగారం మరే దేశం వద్ద లేవనే వాదనలూ ఉన్నాయి. ఈ లెక్కలు కేవలం ప్రభుత్వాల వద్ద ఉన్న అధికారిక లెక్కలు మాత్రమేనండోయ్. అనధికారం అదనం!

**ప్రపంచంలో అత్యధిక నిల్వలు–2024 ప్రకారం..**

అమెరికా- 8,133.46 టన్నులు
జర్మనీ- 3,351.53 టన్నులు
ఇటలీ- 2,451.84 టన్నులు
ఫ్రాన్స్- 2,436.97 టన్నులు
రష్యా- 2,335.85 టన్నులు
చైనా- 2,264.32 టన్నులు
జపాన్- 845.97 టన్నులు
భారతదేశం- 840.76 టన్నులు
నెదర్లాండ్స్- 612.45 టన్నులు
టర్కీ- 584.93 టన్నులు
పోర్చుగల్- 382.66 టన్నులు
పోలాండ్- 377.37 టన్నులు
ఉజ్బెకిస్తాన్- 365.15 టన్నులు
యునైటెడ్ కింగ్‌డమ్- 310.29 టన్నులు
కజకిస్తాన్- 298.8 టన్నులు
స్పెయిన్- 281.58 టన్నులు
ఆస్ట్రియా- 279.99 టన్నులు
థాయిలాండ్- 234.52 టన్నులు
సింగపూర్- 228.86 టన్నులు
బెల్జియం- 227.4 టన్నులు






కాగా.. ఇప్పటివరకు ప్రపంచంలో దాదాపు 2,44,000 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కనుగొన్నారు. ఇందులో 1,87,000 మెట్రిక్ టన్నుల బంగారం వెలికితీయగలిగారు. మరో 57,000వేల మెట్రిక్ టన్నుల బంగారం ఇంకా భూగర్భంలోనే ఉంది.ఈ నిల్వల్లో అత్యధికంగా చైనా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలోనే ఉన్నాయి. కాగా ఇటీవల పాకిస్థాన్ తమ భూభాగంలో 600 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉన్నట్లుగా ప్రకటించింది. అయితే ఆ నిల్వలను తవ్వితీసేందుకు పాక్ వద్ద చిల్లిగవ్వ కూడా లేదు. పైగా వెలికితీసే బంగారానికి పెద్ద ఎత్తున నిధులు అవసరం కావడంతో వెలికితీసే బంగారానికి, పెట్టే ఖర్చుకు సమం అవుతుందనే లెక్కలతో ఏ దేశమూ పాక్ లోని బంగారం గనులను తవ్వేందుకు ముందుకు రాని పరిస్థితి. ఇంకేముంది చేతిలో బంగారు పళ్లెం ఉన్నా దానిలో అన్నం తినలేకపోతుంది పాపం పాక్.

# హిమాలయాలు అధిరోహించిన నిర్మల్ వాసి



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ వాసి హిమాలయాలు అధిరోహించి నిర్మల్ పేరును నిలబెట్టాడు. పట్టణంలోని బేస్తవార్‌పేట్‌కు చెందిన న్యాయవాది లక్కాకుల తుకారాం తనయుడు ఆదిత్య హిమాలయాలు అధిరోహించి చరిత్ర సృష్టించాడు. ఆదిత్య పంజాబ్‌లోని ఎల్‌పీయూ కాలేజీలో ఎంసీఏ చదువుతున్నాడు. ఈ నెల 8న 300 మందితో కలిసి ఆదిత్య హిమాలయ పర్వతారోహణ ప్రారంభించారు. అయితే కేవలం ఏడుగురు మాత్రమే పర్వతారోహణను పూర్తిచేశారు. అందులో నిర్మల్‌కు చెందిన ఆదిత్య ఉండడం ఎంతో గర్వకారణం. ఈ టీమ్‌లో అందరికన్నా ముందుగా ఆదిత్య ఈ లక్ష్యాన్ని పూర్తి చేశారు. ఐదు రోజుల పాటు పర్వతారోహణ కొనసాగింది. ఈ నెల 8న ప్రారంభమైన యాత్రలో భాగంగా 12వ తేదీన హిమాలయాల్లోని ఎత్తైన శిఖరానికి చేరుకున్నారు. హిమాలయాల పర్యటన విజయవంతంగా పూర్తి చేసిన ఆదిత్య తరువాత ఎవరెస్టు శిఖరం ఎక్కడమే తన లక్ష్యమని తెలిపారు.



# మట్టి రవాణాపై కఠినంగా వ్యవరించాలి

**జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా కోరుట్ల పట్టణ శివారులోని ఏసుకొని గుట్ట ప్రాంతంలో అక్రమంగా మట్టి తవ్వకాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ గురువారం కోరుట్ల పట్టణంలోని శివారులోని ఏసుకొని గుట్టని ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలసి పరిశీలించారు. అక్రమ మట్టి తవ్వకాలు ఉపయోగించిన జేసీబీని ఆ ప్రాంతంలో చూసి దానిని సీజ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మట్టి ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ ఆదే శించారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకొని గుట్ట ప్రాంతంలో 1254 సర్వే నెంబర్ లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీ లించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశించారు.

మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు..

మున్సిపల్ కార్యాలయంలోనీ పలు విభాగాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులు రిజిస్టర్లను ఇంటి పన్ను రికార్డులను పరిశీలించారు. 100 శాతం ఇంటి పన్ను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో, ఆర్డీవో జీవాకార్ రెడ్డి, తహసీల్దార్ , మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలి

**డీలర్ల సమావేశంలో కలెక్టర్ అభిలాష అభినవ్**

**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ డీలర్లను ఆదేశించారు. కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ప్రజా పంపిణీపై పౌరసరఫరాల శాఖ అధికారులు, డీల ర్లతో ఆమె సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా ప్రజా పంపిణీ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. లబ్దిదారులకు రేషన్ బియ్యం, నాణ్యమైన సరుకులు అందిం చాలని, రేషన్ షాప్ డీలర్లు సరుకులను సక్రమంగా లబ్ధిదారులకు అందిం చడంలో పారదర్శకత పాటించాలన్నారు. జిల్లా నుండి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని గుర్తించామన్నారు. బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డీఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం గోపాల్, అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

**కలెక్టర్ అభిలాష అభినవ్**




**కలంజ్యోతి, నిర్మల్ :** ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని టీచ ర్స్, గ్రాడ్యుయేషన్ పోలింగ్ కేంద్రాలను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వ హణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాం టి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్స్‌లు, ఓటింగ్ మెషీన్లు, ఇతర అవసరమైన సామగ్రి సమయానికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు తగిన సూ చనలు అందించాలని, వారికి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించు కునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిబంధనలకు అను గుణంగా ఎన్నికల నిర్వహణ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, జడ్పి సీఈవో గోవింద్, తసీల్దారులు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీలను గెలిపించాలి

**నర్సాపూర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ నూకల పద్మారెడ్డి**

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండలంలోని వివిధ విద్యాసంస్థల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మండల అధ్యక్షులు నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ నర్సాపూర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ నూకల పద్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యకి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రధాననిచ్చి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలకు క్యాన్సర్ ఉచిత పరీక్ష

**ప్రారంభించిన బీఆర్ ఎస్ నేత శంభీపూర్ కృష్ణ**

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో గురువారం గ్రాన్యూల్స్ ఇండియా, ఏఐజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ స్క్రీనింగ్ యూనిట్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచితంగా కాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్న గ్రాన్యూల్స్, ఏఐజీ హాస్పిటల్ వారిని అభినందించారు.



# ఆర్ఎంపీల కమిటీ ఎన్నిక

**కలంజ్యోతి, దుగ్గొండి :** వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రంలో మండల ఆర్ఎంపీల సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పాలడుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా బొమ్మరబోయిన రాజ్ కుమార్, మోటపోతుల కృష్ణ, కోశాధికారిగా పాలడుగుల జీవన్, కార్యవర్గ సభ్యులు బూర ప్రకాష్, కొత్తపల్లి లింగమూర్తి, పొగాకు రమేష్, శ్రీరామోజీ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## యాదగిరి శేఖర్‌రావు గెలుపే లక్ష్యం

### ట్రస్మా భీమదేవరపల్లి శాఖ

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇండిపెండెన్స్ అభ్యర్థిగా పోటీలో ఉండడంతో, మండలంలోని కొత్తకొండ, ముస్తఫాపూర్, వీరభద్రనగర్, గొల్లపల్లి గ్రామాలలో భీమదేవరపల్లి ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రులను కలుస్తూ, కలవని వారికి ఫోను ద్వారా మాట్లాడి, వాట్సప్ లో యాదగిరి శేఖర్ రావు ఫొటోను పంపి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హనుమకొండ డివిజన్ కన్వీనర్స్ చెప్యాల గోపాల్ రెడ్డి, పెగడపల్లి రమేష్, భీమదేవరపల్లి మండల ఎమ్మెల్సీ ఇన్చార్జికో కన్వీనర్ అచ్చ అశోక్ పాల్గొని ఓటర్లను కోరుతూ శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగారు.



## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన ముప్పారపు దేవమ్మ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. అలాగే తాటిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి పెద్దబాబు, లంబాడి పల్లికి చెందిన సిరిగిరి సాయిలు, నూక పెల్లికి చెందిన చెవులమద్ది స్రవంతిల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామ్మోహన్ రావు, అధ్యక్షులు సాగర్ రావు, మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జననం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## చేపల విక్రయంపై వివాదం

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాలలో కొద్ది రోజులుగా చేపలు విక్రయిస్తున్న కొడిమ్యాల మండలంకు చెందిన ఓ మహిళను గురువారం స్థానిక గంగపుత్రులు అడ్డుకున్నారు. వేరే ఊరు వాళ్ళు మా ఊర్లో చేపలు విక్రయించొద్దని, దీని వలన తాము నష్టపోతున్నామని పలుమార్లు తెలిపినప్పటికీ మళ్లీ రావడంతో గంగపుత్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆమె చేపలను తీసుకెళ్లారు. దాంతో సదర్ మహిళ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే బ్లూ కోట్ సిబ్బంది సంపత్, మధుసూదన్ రెడ్డి గంగపుత్రుల వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించి, సర్ది చెప్పడంతో ఆ మహిళ తిరిగి వెళ్ళిపోయింది.

# ప్రశ్నించే గొంతుక అవసరం లేదు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- దేశంలో ఎక్కడా లేని విధంగా జాబ్ క్యాలండర్
- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి

**కలంజ్యోతి, మల్యాల :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతుక అవసరం లేదని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే నరేందర్ రెడ్డి లాంటి వ్యక్తి కావాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గురువారం రాత్రి మల్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. జాబ్ క్యాలండర్, ప్రభుత్వ పథకాలు స్పష్టంగా వివరిస్తూ ఓట్లు అడగాలని సూచించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి విద్య రంగాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిదేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు దారం ఆదిరెడ్డి, శోభారాణి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మ్యాక లక్ష్మణ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, బట్టు విజయ్, దూస వెంకన్న, నక్క అనిల్, తాళ్ళ హరినాథ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.





# నేరం చేస్తే శిక్ష తప్పదు

## జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీలను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..నిందితులకు శిక్షపడటంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్రని, పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయడం అభినందనీయమన్నారు. పోలీస్ ఆదికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో, హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో సాంకేతికత కీలకంగా మారిందని అన్ని కేసుల్లో సైంటిఫిక్ ఆధారాలు కచ్చితంగా జమ చేయాలన్నారు. గడిచిన రెండు నెలల్లో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 14 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు. వెల్గటూరు పోలీస్ స్టేషన్ కు సంబంధించిన కేసులో ఒకరికి జీవిత ఖైదు, జగిత్యాల టౌన్, మల్యాల పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన పోక్సో కేసులో ఒక్కరికీ 20 సంవత్సరాల జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు. పై కేసుల్లో నిదితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పీపీలు, బి రాజేష్, రజనీ, ప్రణయ్, మల్లికార్జున్ మల్లేశం, రమకిష్ణ రావు, పీపీలను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్, రాములు, రంగారెడ్డి, పిపీలు పాల్గొన్నారు.



# ఆఫర్ల కోసం లొంగిపోవద్దు

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ మీనాక్షి చౌదరి తన అందం, అభినయంతో వరుస ప్రాజెక్ట్స్‌లో అవకాశాలు అందుకుంటోంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్ చేసింది. 'ఇండస్ట్రీకి రావాలనుకునే యువతులను నేను ఇచ్చే సలహా ఇదే. గతంతో పోల్చితే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయి. మీరు కెరీర్‌లో ముందుకెళ్లాలనుకునే సమయంలో ఆఫర్ల కోసం లొంగిపోకూడదు. మీ ఒరిజినాలిటీ మిస్ కాకుండా ఉండాలి. దయచేసి చాలా జాగ్రత్తగా ఉండండి. ఇండస్ట్రీలో ఎదుగాలనే ప్రయత్నంలో మీ వ్యక్తిత్వాన్ని కోల్పోకూడదు. మీరు ఎలా ఉంటారో అలాగే ఉండాలి. పరిస్థితులకనుగుణంగా మారితే మీ వ్యక్తిత్వం దెబ్బ తింటుంది. సినిమా పరిశ్రమలో సుదీర్ఘకాలం మనగడ సాధించాలంటే.. మీ పర్సనాలిటీని చంపుకోవద్దు. మనం ఒక విషయాన్ని బలంగా నమ్ముతాం. దానిని ఎప్పటికీ విడిచిపెట్టకూడదు. హీరోయిన్ల అనగానే రకరకాల అభిప్రాయాలు, అంచనాలు ఉంటాయి. వాటి కోసం అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. దక్షిణాది హీరోయిన్లంటే లావుగా ఉంటారనే అపోహలు ఉంటాయి. అలాంటి అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఉండాలి. బాలీవుడ్‌లో ఒకప్పుడు కొన్ని పరిమితులు, ఆంక్షలు ఉంటాయి. కానీ ఇప్పుడు అలాంటివి లేవు' అని తెలిపింది.